తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
31 జూలై 2025
పేజీలు : 08



# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు



- **పలు ఎరువుల దుకాణాలు, తహసిల్దార్ కార్యాలయము, పశు వుల ఆసుపత్రి, ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చిట్యాల జులై 30 (జనంసాక్షి) :** యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు .ఈ మేరకు బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించి సహకార సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎరువుల దుకాణాలు, పశువుల ఆసుపత్రి, ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు విక్రయాలు చేయడానికి అవకాశం లేనందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. చిట్యాల మండలంలో యూరియా కొరత ఉందని మంగళవారం జరిగిన సమావేశంలో ఎందుకు చెప్పలేక పోయారని ఏఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కావాలంటే ఆర్గానిక్ ఎరువులు కొనాలని ఆంక్షలు పెడితే సహించొద్దని పోలీసు కేసులు నమోదు చేయాలని, ఇలాంటి చర్యలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.

### రువుల దుకాణాలు తనిఖీ

ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలని అన్నారు. స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు పరిశీలించారు. ఎరువుల స్టాకు వివరాల బోర్డులు, ధరలు పట్టికను పరిశీలించారు. పట్టా లేని రైతులకు ఆధార్ ఆధారంగా అవసరం మేరకు యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుకు అవసరం మేర ఎంత ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు నిరంతరం ఎరువులు విత్తన దుకాణాలను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువులు ఎంత మేర పంటలకు వినియోగించాలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

### తహసీల్దార్ కార్యాయంలో తనిఖీ

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భూ భారతి దరఖాస్తుల ప్రగతిని సమీక్షించి, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం రికార్డు గదిని పరిశీలించిన కలెక్టర్, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన, వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం ద్వారా విక్రయించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అధికారులు మిగతా 11 లో..



## మహిళా శ్రేయస్సు, ఆర్థిక అభివృద్ధికి

# ప్రభుత్వం ప్రాధాన్యత

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి జులై 30 (జనంసాక్షి) :** ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని, ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను భాగస్వామ్యులను చేసి వచ్చిన నిధులలో 3 శాతం కమీషన్ ఇవ్వడం జరుగుతుందని, దాదాపు 40 లక్షల రూపాయలు వస్తాయని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా చెన్నూర్కు డ్రోన్ స్ప్రేయర్ అందించి జిల్లా వ్యాప్తంగా ప్రణాళిక బద్ధంగా అవసరం ఉన్న రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మునగ సాగుపై ఆసక్తి ఉన్న మహిళలు తమ స్వంత భూమిలో మిగతా 11 లో..



# సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి, జులై 30(జనంసాక్షి) :** జిల్లాలోని వివిధ కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని బండారుపల్లి కూడలి, గట్టమ్మ, జంగాలపల్లి కూడలీలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించి సంబంధిత అధికారులకు వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి కూడలిలో "ఐ లవ్ ములుగు" అనే సుందరీకరణ ను, గట్టమ్మ వద్ద సమ్మక్క సారక్క జాతర మరియు రామప్ప ల ప్రాశస్త్యం తెలియజేయు సుందరీకరణ పనులను, నార్లపూర్ బయ్యక్కపేట కూడలినందు కుంకుమ భరణి మిగతా 11 లో..

# చిల్పూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- **రాజవరం ప్రైమరి స్కూల్, అంగన్వాడీ కేంద్ర పరిశీలన**
- **స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ లకి స్పెషల్ యాక్షన్ ప్లాన్**
- **ఇబ్బంది గా ఉన్న సబ్జెక్ట్ ల కి అదనపు క్లాస్**
- **కెరీర్ కౌన్సిలింగ్ పైన స్పెషల్ ఫోకస్**
- **సీజనల్ వ్యాధుల నేపథ్యంలో సెలవులు ఇవ్వద్దు**
- **ఒకే రోజు ఐదు మంది సిబ్బందికి సెలవు ఇచ్చిన మెడికల్ ఆఫీసర్ కి మెమో**
- **ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవాలు జరగాలి**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ ప్రతినిధి, జూలై30(జనంసాక్షి): చిన్న పెండ్యాల లో ఫర్టిలైజర్ షాప్, జడ్పీ హై స్కూల్, మల్కాపూర్ పీహెచ్సి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలన చేసారు. కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన... అధిక ధరలకు యూరియాను అమ్మిన... సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్అన్నారు. బుధవారం కలెక్టర్ చిల్పూర్ మండలంలో పలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా చిన్న పెండ్యాలలో పలు ఫర్టిలైజర్ షాపులను సందర్శించి.... యూరియా స్టాక్ ను పరిశీలించారు. రోజువారీగా స్టాకు వివరాలు బోర్డుపైన ప్రదర్శించాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరతలేదని, ఎవరైనా కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా తమ స్టాక్ బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల కొరత ఎవ్వరు సృష్టించకుండా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ కి వెళ్లిన కలెక్టర్... మెనూ ప్రకారం వంటలు చేసారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ముందుగా మధ్యాహ్నం భోజన గురించి విద్యార్థులను అడుగుతూ... మిగతా 11 లో..



## మానవ అక్రమ రవాణా రహిత సమాజం నిర్మిద్దాం

• డిస్టిక్‌కో ఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల



**భూపాలపల్లి, జూలై 30 (జనంసాక్షి):** ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ముఖ్యఅతిథిగా సిఐ నరేష్ తో జండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని భూపాలపల్లి టౌన్ లోని పాఠశాలల విద్యార్థులకు ప్రజలకు అంబేద్కర్ సెంటర్లో ర్యాలీతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో కోఆర్డినేటర్ నేటి బాలలే రేపటి పౌరులు బాలనా రక్షణ రోజురోజుకు కరువైపోతుందని బాలబాలికలు అపహరణకు గురవుతున్నారని భద్రత గల భారతదేశ నిర్మాణానికి బాలబాలికలే పునాదులని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి ప్రథమ బాధ్యతని అందుకోసం అక్రమ రవాణా లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని సామాజిక మాధ్యమాలతో ప్రజల్లో అవగాహన చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి బాలల అత్యవసర సేవల సమన్వయ అధికారి గుర్రం తిరుపతి, సహా ఎన్జీవో మండల సమన్వయ అధికారులు పారునంది, సదానందం సామల శ్రీలత కోమల పోలీస్ అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల యజమాన్యులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**పెద్దవంగర జులై 30(జనంసాక్షి):** పెద్దవంగర తహసిల్దార్ కార్యాల యాన్ని అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి తగు సూచ నలు చేశారు. భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. రైతులు, ప్రజలు పలు సమస్యలపై కార్యాలయా నికి వస్తూ ఉంటారని, వారి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్,ఆర్ ఐ లస్కర్, రెవెన్యూ సిబ్బంది స్వరూప,పాషా, అయ్యప్ప రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రమాణిక రేషన్ కార్డు

• జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ఖానాపూర్ రూరల్ 30 జులై (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రమాణిక రేషన్ కార్డు అని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు బుధవారం సత్తనపల్లి రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌తో కలిసి నూతన రేషన్ కార్డు లబ్ధిదా రులకు రేషన్ కార్డులను అందించారు ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు ,ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలకు అర్హత పొందు తారని ఆమె అన్నారు ఖానాపూర్ మండలంలో 1669 కార్డులు మంజూరు కాగా 2532 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగిందని ఆమె అన్నారు. వచ్చే నెల నుండి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని ఆమె అన్నారు. అనంతరం మై నార్టీ సంక్షేమ పథకం ద్వారా ఇందిరా మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్లను ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌తో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఖానాపూర్ తాసిల్దార్ సుజా త ఎంపీడీవో ,అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, జూలై 30 (జనంసాక్షి):** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యే కు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పూల బొకే ఇచ్చి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం రూ.42.64 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది కోర్సులు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్డ టూల్స్ ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు



బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 172 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఇటి అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకు ఉదయం మంజూరునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలను తెలిపే పత్రికని ఆవిష్కరించారు.

## మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**జనగామ ప్రతినిధి, జూలై 30(జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 30న నిర్వహించే "వరల్డ్ డే అగైనెస్ట్ ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్" దినోత్సవాన్ని పురస్కరించుకొని, జనగామ రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ (డీసీపి యూ), కార్మిక శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, స్కోప్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, జీఆర్‌పి, ఆర్పీఎఫ్ పోలీసులు మరియు ప్రయాణికులకు మానవ అక్రమ రవాణా సంబంధించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైలు మార్గాలు ట్రాఫికెర్స్ తరచుగా ఉపయోగించే మార్గాలు కావడంతో, ఏ చిన్న అనుమా నాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీసు శాఖ లేదా సమీప అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించబడింది. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ఉప్పలయ్య మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిర్మూలన ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుని బాధ్యత కూడా అని




చెప్పారు. రైల్వే సిబ్బంది, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండటం చాలా కీలకమన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్. రవికాంత్ గారు మాట్లాడుతూ, చిన్నారులు, మహిళలు, వలస కూలీలు ముఖ్యంగా ఈ ముప్పుకు గురవుతుంటారని, రైల్వే స్టేషన్లలో ఒంటరిగా ఉండే చిన్నారులు, భయంతో కనిపించే మహిళలు లేదా యువత, ప్రశ్నలకు స్పష్టంగా సమాధానం చెప్పలేని వ్యక్తులు వంటి అనుమానాస్పద పరిస్థితులు గమనిం చినప్పుడు, వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 100/112 నెంబర్లకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి కుమారస్వామి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, గీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్,కానిస్టేబుల్ వెంకన్న, రైల్వే స్టేషన్ మాస్టర్ మల్లికార్జున్, స్కోప్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, వారి సిబ్బంది లావణ్య,తరుణ్ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వికలాంగుల సంఘం అధ్యక్షులు గౌని అశోక్

• రేవంత్ రెడ్డి 6000 పింఛన్ వెంటనే పెంచాలి
• తాడోపేడో తేల్చుకోవడానికి వికలాంగులు సిద్ధం
• ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు



**కాటారం జూలై 30(జనంసాక్షి):** కాటారం టౌన్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా గౌని అశోకుని నియమించడం జరిగిందని జిల్లా ఇన్చార్జి పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు మాచర్ల నరేష్ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు దేవక్క కార్యదర్శి దక్షణాది మధుకర్ కోశాధికారి . గుగ్గులోతు సామ్యూల్ . ప్రచార కార్యదర్శి సుంకరి త్రినేష్ ,లను ఏకగ్రీవంగా ఎన్నికల చేయడం జరిగిందని వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 6000 పింఛన్ పెంచాలని దుమ్ము వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ వికలాంగుల పక్షాన మందకృష్ణ మాదిగ సైన్యం ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తే సహించేది లేదని ఈనెల ఆగస్టు 13వ తేదీన హైదరాబాద్ రాష్ట్రాన్ని వికలాంగులతో అష్టదిగ్బంధం చేసి పించన్ పెంచే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వదిలేది లేదని ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని వికలాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ యూత్ అధ్యక్షులు మంథని రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా యువకుడి అరెస్టు

• భూపాలపల్లి పోలీస్



**భూపాలపల్లి, జూలై 30 (జనంసాక్షి):** భూపాలపల్లి బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ,భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన అనపర్తి రాజేష్ తండ్రి సమ్మయ్య వయస్సు 20 బుధవారం రోజు ఉదయం అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చేసిన తనిఖీలో అతని వద్ద 1300 గ్రాముల నిషేధిత గంజాయి లభ్యమైంది. ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి , నిందితుడిని రిమాండ్‌కు తరలించి నామని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామని, ఈ తరహా నేరాలపై సమాచారం అందించాల్సిందిగా భూపాలపల్లి పట్టణ సిఐ నరేష్ కుమార్ ప్రకటనలో ప్రజలకు తెలియజేశారు.

# మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**నర్సంపేట జూలై 30 (జనంసాక్షి):** కేంద్రంలోని బిజెపి కూటమి మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ )రాష్ట్ర అధ్యక్షులు మామిడాల , బిక్షపతి రైతాంగానికి పిలుపునిచ్చారు .బుధవారం ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం నర్సంపేట న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు జక్కుల తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ గతంలో మోడీ ప్రభుత్వం చేసిన వ్యవసాయ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రైతాంగం పోరాడిన ఫలితంగా రద్దు చేసిందని మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ తిరిగి అవే నల్ల చట్టాలను నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ చట్టం ద్వారా ప్రవేశపెట్టబోతున్నాడని ఆయన అన్నారు ఈ చట్టం కార్యరూపం దాలిస్తే మళ్లీ దేశ రైతాంగ పరిస్థితి అధోగతి పాలవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .మోడీ ప్రభుత్వ ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 13న జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారని తెలిపారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందించడం లేదని ఒక ఎకరానికి ఐదు బస్తాల అవసరం ఉండగా ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని దీనివల్ల రైతులు పంట నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే తగిన యూరియా ఇవ్వాలని తీర్మానంలో పేర్కొన్నారు నానో యూరియా అవసరం లేని మందులు రైతులకు అంట కడుతున్న వారిపై చర్య తీసుకోవాలని అధికారులను, డిమాండ్ చేశారు. కొంతమంది ఫర్టిలైజర్ షాపు యజ



మానులు ఇప్పటికీ యూరియాను బ్లాక్ చేస్తున్నారని అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు మందుల కంపెనీలు తయారు చేసే పురుగుమందుల అమ్మకం పేరుతో గ్రామాల్లో ఏజెంట్లు తిరుగుతూ నకిలీ పురుగుమందులను అమ్ముతున్నారని ఫర్టిలైజర్ షాప్‌లలో కూడా అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను వారు డిమాండ్ చేశారు. జిల్లాలోని మైదాన ఫారెస్ట్ ప్రాంతాల్లో రైతులు సబ్సిడీ ద్వారా ఆయిల్ ఫామ్ జామ జామాయిల్ పండ్ల తోటలు పెంచడానికి వారికి రావలసిన సబ్సిడీలు, వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు భోగి సారంగపాణి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మెడ సాంబయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలయ్య అబ్బుర బోయిన ఎల్ల స్వామి పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల పెంపు ఆలోచన వెంటనే వెనక్కి తీసుకోవాలి

- **ఏఐఎఫ్‌డి బ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ డిమాండ్**

**నర్సంపేట జూలై 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ప్రతి ఊరికో వైన్స్ ,పట్టణానికో పబ్ అనే నిర్ణయాలతో గ్రామాల్లో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందని ,ఒకవైపు మద్యం , గంజాయి ఉచ్చులో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుంటే , వారి భవిష్యత్తును మరింత అంధకారం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్నటువంటి మద్యం దుకాణాల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐ ఎఫ్ డీ డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల రాగసుధ డిమాండ్ చేశారు బుధవారం. నర్సంపేట లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ 'ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కేసిఆర్ తీసుకొచ్చిన మద్యం దుకాణాలను మొత్తం ఎత్తివేస్తానని బూటకపు హామీలు ఇచ్చి నేడు వాటి విస్మరిస్తూ ,2 వేల మద్యం షాపులు , 500 బార్‌లకు కొత్త అనుమతులు ఇవ్వడానికి సిద్ధపడటం సిగ్గుచేటన్నారు .గ్రామాల్లో మద్యం షాపులు పెట్టడం మూలంగా కుటుంబాల్లో కలహాలు మొదలై బంధాలు విచ్ఛిన్నమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు .ముఖ్యంగా మహిళల పైన దాడులు హింస పెరిగే అవకాశం ఉందన్నారు .విద్యా ర్థులు,యువత ఆరోగ్యం నాశనం అవుతుందని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ,విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సింది పోయి ,తాగుబోతులుగా తయారు చేయాల నుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యం దుకాణాలు వద్దు - ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా, ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మహిళలకు భద్రత కల్పించాలని, మా ఊరిని మద్యం అనే మాయా లోకంలోకి లాగొద్దని ,విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున మహిళను సమీకరించి ఆందోళనలకు సిద్ధమవుతామని ఆమెహెచ్చరించారు.



# డ్రైన్ జంక్షన్లపై వెంటనే మెషిన్ ఏర్పాటు చేయాలి

- **వరంగల్ నగరంలో క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పలు డ్రైన్లపరిశీలన**





**వరంగల్ ఎంజీఎం, జూలై 30(జనంసాక్షి):** మురుగు కాలువల జంక్షన్ లపై వెంటనే మెష్ లు ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పురపాలికల్లో చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సంబంధిత అధికారులతో కలిసి వరంగల్ పట్టణంలోని పలు మురుగు కాలువల జంక్షన్ లను,మురుగునీరు నిలిచే ప్రాంతాలను మేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ వరంగల్ పట్టణంలోని బట్టల బజార్ , కృష్ణ కాలనీ, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, డి మార్ట్ ముందు, చార్బోలి, ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ప్రాంతాల్లో మురుగు కాలువల జంక్షన్ లను, మురుగునీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో దాదాపు 100 మురుగు కాలువ జంక్షన్ ఉన్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెష్ ఏర్పాటు చేయడంతో పాటు డ్రైన్ వరద నీరు సాఫీగా వెళ్లేలా ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు. ఐసీసీసి కు మ్యాపింగ్ చేసి, క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలన్నారు. మురుగు కాలువలపై కల్వర్టులు లేని చోట తక్షణమే నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి,ఈ ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, డిఈ లు, ఏఈలు సానిటరీ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు

# ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

- **అనతి కాలంలోనే ఎదిగిన ఆదర్శ విద్యార్థులు సన్మానించిన పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు**




**కాటారం, జూలై 30, (జనంసాక్షి):** కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు బుధవారం తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో అండర్-16, అండర్-12 విభాగంలో రన్నింగ్ పోటీల్లో రాణించినట్లు పేర్కొన్నారు. అండర్-12 విభాగంలో మొదటి స్థానంలో జే. అవినాష్, రెండవ స్థానం లో అభిరామ్ లు నిలిచారు. అండర్-16 విభాగంలో మొండి అనే విద్యార్థి రెండవ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషితలు అభినందించి మెమొంటో, శాలువాలతో సన్మానించారు. మున్ముందు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు కార్తీక్, వెంకటేష్, సమ్మయ్య, పున్నం, సంతోష్, స్వప్నలు ఉన్నారు.

# అడిషనల్ డైరెక్టర్ మలేరియా,ఫైలేరియా ఆకస్మిక పర్యటన



**జనగామ ప్రతినిధి,జూలై30(జనంసాక్షి):** డా. అమర్ సింగ్ నాయక్, అడిషనల్ డైరెక్టర్, మలేరియా, ఫైలేరియా, తెలంగాణ, హైద్రాబాద్ జనగాం జిల్లా లో ఈ రోజు పర్యటించి, తెలంగాణ హాబ్ ను సందర్శన చేశారు. ల్యాబ్ పరికరాలు అన్ని ఉపయోగిస్తున్నారా అడిగి, డెంగ్యూ కేసు పాజిటివు వివారాలు అడిగి, వాటిని ఏ విధంగా నిర్ధారణ చేస్తున్నారు అని తెలుసుకున్నారు. జిజిహెచ్ సూపరిండెనెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ పథలాజి విభాగధిపతి, మైక్రో బయలజీ విభాగధిపతి, మలేరియా ప్రోగ్రాం అధికారి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి తో కలిసి సమీక్షా నిర్వహించారు. ఇక్కడ అన్ని విభాగాలను సమన్వమంతో పని చెయ్యాలి అని సుచించారు. పీహెచ్సి కునుర్ ను సందర్శన చేసి అక్కడి ల్యాబ్, ఫార్మాసి మరియు డెంగ్యూ పాజిటివు వ్యక్తి తో మాట్లాడారు. పీహెచ్ ఘనపూర్ స్టేషన్ నుండి మెడికల్ ఆపిసర్స్ ప్రోగ్రాం అధికారు లతో గూగుల్ మీట్ ద్వారా సీజనల్ డిసిస్ పైన సమీక్ష నిర్వహించి, డెంగ్యూ వ్యాధి వచ్చినప్పుడు చేపట్టిన చర్యల పై వైద్యాధికారులను మరియు సబ్ యూనిట్ అధికారు లను ప్రశ్నించారు. స్ప్రే విధానం, అంటి లార్వా పద్ధతులను, డెంగ్యూ పాజిటివు వచ్చినప్పుడు చేపట్టిన చర్యలు సరైన రీతిలో చేపట్టాలి మరియు విధులలో అలస త్వం ప్రధార్చించున కఠిన చర్యలు ఉంటాయని తెలియ చేశారు.

# మానవ అక్రమ రవాణా నియంత్రణపై అవగాహన




**స్టేషన్ ఘన్పూర్, జూలై 30 (జనంసాక్షి):** డివిజన్ కేంద్రంలోని స్థానిక స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్ లో జులై 30 న జరుపుకునే వరల్డ్ డే ఎగైనెస్ట్ ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్ రోజును పురస్కరించుకొని జిల్లా బాలల పరిరక్షణ యూనిట్,జిల్లా కార్మిక విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, స్కోప్ ఎన్జీవో సంయుక్తంగా మానవ అక్రమ రవాణా నిర్మూ లన కోసం జులై 1 నుండి 30 వరకు చేసిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రత్యేక ర్యాలీలు, సంబంధిత అధికారులతో చర్చా వేదికలు నిర్వహించి, ముగింపు కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొని, ప్రసంగిస్తూ మానవ అక్రమరవాణాను నియంత్రించడం అనేది ప్రభుత్వ బాధ్యతే కాదు,ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికా రిణి స్వప్నరాణి , చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది నాగరాజు, చిల్పూర్ ఏఎస్ఐ జయకు మార్, స్కోప్ ఎన్జీవోల సిబ్బంది,అజిత్ కుమార్,ముక్కెర అశోక్ యాదవ్,పోలీస్ సిబ్బంది ఆరిఫ్ , రాజకుమార్, ప్రియాంక పాల్గొన్నారు.

## యువజన నాయకుని బర్త్ డే వేడుకలు



**బచ్చన్నపేట జులై 9 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం పడమటి కేశపూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ పుట్టినరోజు వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలోని అతిథి గృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యనాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం మాజీ సర్పంచ్ గిద్దల రమేష్. కళ్లెం రమేష్. బొట్టు గణేష్. నిమ్మ కరుణాకర్ రెడ్డి. కాసాల కరుణాకర్. పూర్మ రామ్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తూ గొప్ప నాయకునిగా ఎదగాలని మండల ప్రజల ఆశీర్వాదం నీకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

## పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి



**బోథ్, జూలై 30(జనంసాక్షి):** బోథ్ మండలంలోని కరత్వాడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జీడిపల్లె గ్రామంలో ఇక జరిగే ప్రతి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.. బుధవారం బోథ్ ఎంపిడిఓ రమేష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసులున్న జీడిపల్లె నుండి కారత్వాడ సుమారు ఆరు కిలోమీటర్లు ఉంటు ందని దుర భారం తగ్గించి తమ గ్రామంలోనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.దీనికి ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఇచ్చినట్లు తెలిపారు..కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి



**భూపాలపల్లి, జూలై 30 (జనంసాక్షి):** భూపాలపల్లి సింగరేణి పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పరిశీలించడం కొరకు డాక్టర్ పద్మ హెల్త్ ఆఫీసర్ సింగరేణి హాస్పిటల్ గోదావరిఖని నుండి వచ్చి భూపాలపల్లి సింగరేణి పాఠశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారాలను సూచించడమే కాక, ఎటువంటి ఆహారం తీసుకోవాలి ఎలాంటి వ్యాయామాలు చేయాలి, విద్యార్థులకు కనీసం 8 గంటల నుండి 9 గంటల నుంచి నిద్ర సమయాన్ని కేటాయించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా పౌష్టిక విలువలతో కూడిన ఆహారం పండ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు , వ్యాయామం చేయాలని, మొబైల్ వాడకం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉన్నత పాఠశాల, కరస్పాండెంట్ కావూరి మారుతి, ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- పాలనాధికారి: రాజర్షి షా



**బోథ్ జూలై 30 (జనంసాక్షి):** రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. .బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో బోథ్,సొనల మం డలాల అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందకపోతే మీసేవలో దరఖాస్తు చేసుకో వాలని,రేషన్ వలన పేద,మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుంది అని అన్నారు.ఎవరైనా ఇతరులకు రేషన్ బియ్యాన్ని విక్రయిస్తే వారి రేషన్ కార్డు ను రద్దు చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ చైర్మన్ గంగయ్య,ఆత్మ చైర్మన్ రాజు యాదవ్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి,ఆర్డీఓ స్రవంతి, తహసిల్దార్లు సుభాష్ చంద్ర, ఇమ్రాన్ ఖాన్, ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సర్వాపూర్ నుండి ఉదయం 9 గంటలకు

# పోయే నైట్ బస్సు పాత పద్ధతి లోనే హన్మకొండ కు పోవాలి

- సిపిఎం ఆధ్వర్యంలో సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్ లో ప్రయాణికులతో ధర్నా
- ఈ సర్వీస్ పైన ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం విడాలి
- సిపిఎం నేత గుండెబోయిన రవిగౌడ్




**ములుగు,జూలై30(జనంసాక్షి):** ములుగు మండలం ఏజెన్సీ గ్రామాలకు నిరంతరం అందుబాటులో ఉండే అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను వరంగల్ 2 డిపో నుండి ఇటీవల పరకాల డిపో కు మార్చడం జరిగిందని మారిన దగ్గర నుండి ఏదో ఒక సాకుతో బస్సులను గతంలో ఉన్నా విదంగా కాకుండా ఉదయం 9 గంటలకు సర్వాపూర్ నుండి హన్మకొండ పోవాల్సి ఉండగా ఆలా పోకుండా ములుగు నుండి పరకాల పోతుందని దింతో హన్మకొండ కు హాస్పటల్ కు మరియు వివిధ పనుల నిమిత్తం పోయే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం రోజున సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా రవిగౌడ్ హాజరై మాట్లాడుతూ గతం లో ఉన్నా విదంగానే అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను నడుపాలని అన్నారు.ఎడు గ్రామపంచాయతీల పరిధిలోని ప్రజలు రోజు జిల్లా కేంద్రం ములుగు కు వస్తుంటారని అలాగే హాస్పిటల్ కు దూర ప్రాంతాలకు పోవటకు ఈ నైట్ హాల్ట్ బస్ హన్మకొండ కు పోతే ఉపయోగం ఉండేదని అన్నారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల తాపకో సారి బస్సు సర్వీస్లను మారుస్తూ ప్రయాణికులు ఇబ్బందులు పడేలా విదంగా చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉదయం 9 గంటల బస్సు హన్మకొండ కు పోయేలా చూడాలని రవిగౌడ్ ఆర్టీసీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు గుండెబోయిన సాంబయ్య,రమేష్, గాజే రామన్న, తిమ్మాపురం సాంబయ్య. ఫుల్ సింగ్,బాలసాని ఇందిరా, రమక్క ,సమ్మక్క, యాదక్క, స్వరూప 30 మంది ప్రయాణికులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళా

**ఏటూరునాగారం,జులై 30(జనంసాక్షి):** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూరునాగారం ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు 06/8/2025 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు గిరిజన భవన్ ఏటూరు నాగారం నందు మెగా జాబ్ మేళా(ఎంపిక కార్యక్రమం) నిర్వహించడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారిని చిత్ర మిశ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్,ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ, డిప్లమా, బి ఫార్మసీ, ఏఎన్ఎం, జీఎన్ఎం, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, విద్యాఅర్హతలు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు తమ యొక్క బయోడేటా మరియు విద్యా అర్హత జిరాక్స్ ప్రతులతో 06/8/ 2025 బుధవారం రోజున 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9490341911, 8008932159, 7981633716 ను సంప్రదించాలని తెలిపారు.

## బాలశక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థులు

### చైతన్య వంతులు అవుతారు

- నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రూరల్, జూలై 30,(జనంసాక్షి):** సొన్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల శక్తి కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బాలశక్తి కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాలశక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అనేక అంశాల పట్ల అవగాహన ఏర్పడుతుందని, ఆరోగ్య పరంగా, విద్య పరంగా చైతన్యవంతులు అవుతారని అన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రాజేందర్ , ఇంచార్జి డీఈవో, లీడ్ బ్యాంక్ మేనేజర్, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు హరీష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబానికి అండగా నిలిచిన ఓకెఆర్



**ఖానాపూర్ రూరల్ 30 జులై (జనం సాక్షి):** ఖానాపూర్ మున్సిపల్‌లో పని చేసే కార్మిక కుటుంబానికి చెందిన జన్నారపు నీరజ నరేష్ కూతురు వివాహం సందర్భంగా ఓకెఆర్ వ్యవస్థాపకుడు ఒడ్డె పల్లి కృష్ణం రాజు 100 కిలోల బియ్యపు సంచులను వారి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో ఓకెఆర్ ఫౌండేషన్ మిత్రబృందం, డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

### డిప్యూటీ డిఎంహెచ్ఓ

**కాసిపేట జూలై 30 (జనంసాక్షి) :** కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా (డిప్యూటీ)వైద్య , ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ సందర్శించి రోగుల రిజిస్టర్ ల్యాబ్ వార్డ్ మెడిసిన్ స్టాక్ శానిటేషన్ పరిస్థితులను పరిశీలించారు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమర్ధవంతమైన పర్యవేక్షణ నియమిత వైద్య సేవలు ప్రబల జ్వరాల ప్రజల్లో అవగాహన పెంచేందుకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచి ంచారు మామిడి గూడెం గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసును సందర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు ఇంటింటి డ్రై డే టెమీపాస్ స్ప్రే చేయిం చారు సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ శ్రీ దివ్య, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ సరోజ, యశోద, ల్యాబ్ టెక్నీషియన్ గోపి, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

- మైల జయరాంరెడ్డి



**మంగపేట జూలై 30 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అండగా ఉంటామని మైల జయరాంరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు మద్దెల ప్రవీణ్ తల్లి అనారోగ్య సమస్యతో మరణించిన విషయం తెలిసినదే. ప్రవీణ్ తల్లి దశదిన కర్మల కొరకు మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య ప్రత్యేక చొరవతో ప్రవీణ్ కు 30 వేల రూపాయల నగదును కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో అందించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్, కబ్బాక లక్ష్మన్, మూగల చంటి, కిరణ్, మురళి, మనోజ్, జిల్లా, మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, జులై 30(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య.శారదా అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి వివరాల ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో లబ్దిదా రులను కలెక్టర్ నేరుగా కలిసి, వారు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి ఏమైనా సమస్య లు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తు న్నట్లు తెలిపారు. గ్రావెల్ ఇసుక సిమెంట్ ఐరన్ ప్రభుత్వం నిర్ణయిం చిన ధరకే ఇందిరమ్మ లబ్ధిదారుల కొనుగోలు చేయాలని, మేస్త్రీలకు అధిక ధర చెల్లించకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అదే గ్రామంలో గొర్రెలు మేకలకు పశు సంవర్ధక శాఖ ద్వారా వేస్తున్న బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ గొర్రెలలో బ్లూ టంగ్ వ్యాధి నివారణకు టీకాలు వేయడం తప్పనిసరి అని అన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలు, మండలాల వారీగా టీకాలు వేసేందుకు ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ నెల 29 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించి జిల్లావ్యాప్తంగా 1.58 లక్షల గొర్రెలు, మేకలకు టీకాలు వేయడం జరుగుతున్నదని తెలిపారు.గొర్రెల పెంపకదారులు ముందస్తుగా వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలు వేయించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారి శుధ్యం నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, పశు వైద్య అధికారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే దొంతి

• మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్



**వరంగల్ ప్రతినిధి, జూలై 30(జనంసాక్షి):** అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేస్తున్నారని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అన్నారు. దుగ్గొండి మండలం లోని అధికారులను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చుక్క రమేష్ కలిసినారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ మర్యాద పూర్వకం గా అధికారులను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించే విధంగా కృషి చేయాలని అధికారు లకు విజ్ఞప్తి చేశారు. .దుగ్గొండి ఎంపీడీవో, లెక్కల అరుంధతిని, ఎస్ఐ ని రావుల రణధీర్ రెడ్డి ని స్థానిక తహసీల్దారును కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు తీసుకెళ్తున్నా ప్రజా నాయకుడు దొంతి మాధవ రెడ్డి అని అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని,గత బిఆర్ఎస్ 10 సంవత్సర పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబానికి కూడా రేషన్ కార్డ్ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు అయ్యేలా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేశారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు,ప్రతి ఇంటికి ఉచిత కరెంటు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ తో పాటు, ఒకే దఫాలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. వరి వేస్తే ఉరే అన్న గత ప్రభుత్వ పాలన భిన్నంగా నేడు సన్నవడ్లను పండించిన ప్రతి రైతుకు 500 రూపాయల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఉచితరేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తూన్నా ఘనత రాష్ట్ర ప్రభుత్వందే అన్నారు .రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టంగా బలపరు స్తూ,సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్, ఉపాధ్యక్షులు నల్ల వెంకటయ్య, కామ శోభన్ బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, మాజీ ఎంపిటిసి సభ్యులు బొల్లపెల్లి రాము,నియోజకవర్గ యూత్ నాయకులు ద్యాగం శివాజీ,గిన్నె స్వామి, విరాట్, రాజేశ్వర్ రావు,తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణా అరికట్టండి



**నర్సంపేట జూలై 30 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణం లోని విజ్ డమ్ పాఠశాల లో "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో "ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ" సహకారం తో "ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం, జూలై-30" సందర్భంగా బాలబాలికలకు అక్రమ రవాణా పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుచు మానవ, బాలల అక్రమ రవాణా ను అరికట్టడానికి సమాజం లోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత తో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మానవ అక్రమ రవాణా చేయడం ఘోరమై న నేరం. వ్యాపారం లో కొనే వారు అమ్మే వారు, వస్తువులు ఉన్నట్లు గానే మానవ అక్రమ రవాణా లో మనుషులే వస్తువులు గా అమ్మకం చెంది మోసపో తున్నారు.ఈ అక్రమ రవాణా కు ఎక్కువ గా మహిళలు, ఆడపిల్లలు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల నిరంతరం అప్రమత్తం ఉండి వారి ప్రవర్తన పట్ల ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే మహిళలు అయితే "పోలీస్ -100", ఆడపిల్లలు అయితే "చైల్డ్ హెల్ప్ లైన్ -1098" టోల్ ఫ్రీ నెంబర్ లకు సమాచారం అందించి రక్షణ పొందవచ్చునని తెలియజేశారు.బెదిరించడం, బలవంతం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మోసం చేయడం, అపహరించడం, అక్రమ రవాణాకు ప్రేరేపించడం చట్ట ప్రకారం నేరం. అక్రమ రవాణా లో పాల్గొనే వ్యక్తులు చట్టప్రకారం జీవితకాల జైలు శిక్ష కు అర్హులు. అక్రమ రవాణా ను అరికట్టడానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు.అనంతరం బాలబాలికలచే అక్రమ రవాణా నష్టాలు, జాగ్రత్తలకు సంబంధించిన "కరపత్రాలు, వాల్ పోస్టర్లు" ప్రదర్శించారు.ఈ కార్యక్రమం లో ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, పాఠశాల డైరెక్టర్ జావీద్, అకడామిక్ అడ్వైజర్ నాజీయా, ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది రవీందర్ బాలబాలికలు పాల్గొన్నారు.

# జేబు దొంగల ముఠా అరెస్ట్



**శాయంపేట, జూలై 30 (జనంసాక్షి):** శాయంపేట ఎస్సై పరమేశ్వర్ ఇటీవల పొలిటికల్ ప్రోగ్రాంలో జరిగిన దొంగతనం విషయంలో జేబు దొంగలముఠాను అరెస్టు చేసినట్టు తెలిపారు. దొంగల ముఠా అయినా కాసుకుర్తి శివ ,బుస్స కుమార్ ,బండి కుమార్ , దగ్గర దొంగత నం చేసిన డబ్బులు 35050/- రూ దొరికాయని , మరియు వారి వద్ద ఉన్న రెండు బైక్ లను సీజ్ చేసి వెంటనే ముగ్గురిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా శాయంపేట ఎస్సై ప్రజలకు ,రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంతో ఉండాలని సూచించటం జరిగింది.

# పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాలి : ఎంఈఓ మేనక



**మంగపేట జూలై 30(జనంసాక్షి):** పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాలని పొగాకు నిర్మూలన జరగాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని వివిధ జెడ్పి పాఠశాలలో పొగాకు రహిత సమాజాన్ని సృష్టించాలని విద్యార్థులచే ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మేనక మాట్లాడుతూ సమాజంలో ప్రజలు పొగాకు వాడడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అలాగే పొగాకును నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పొగాకు పట్ల విద్యార్థులకు అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని వారన్నారు. సిగరెట్లు, బీడీ, చుట్ట, తంబా కు, గుట్కాలు వాడడం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులకు గురి అవుతున్నారని అలాంటి అలవాట్లకు ముఖ్యంగా యువత దూరంగా ఉండాలని పొగాకు వల్ల కలిగే నష్టాలను యువతే సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా వాటి వల్ల కలిగే దుష్ప రిమా ణాలను తెలియపరచాలని వారు కోరారు. కార్యక్రమంలో కమలాపురం ప్రధానోపాధ్యా యులు గడ్డి శ్రీనివాస్, రాజుపేట, మంగపేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# కాటారం గ్రామ సమస్యలు నాజీవితం

• మాజీ సర్పంచి నవీన్ రావు



**కాటారం జూలై 30 (జనంసాక్షి):** కాటారం మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామ పంచాయతీలో గ్రామానికి సంబంధించిన సమస్యలు గుర్తించి తాగునీటి వ్యవస్థ గుర్తించి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూడు బోర్లు మంజూరు చేయించి వెంటనే ఉండి వేయించిన వ్యక్తి నవీన్ రావు.ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు దగ్గర ఉండి మంజూరుకు వరకు పోరాడి మూడు బోర్లు వేయించారు.సమస్యల కొరకు అనుత్యం పోరాడుతూ 2006లో సర్పంచి గెలిచిన వ్యక్తి 2011 వరకు ఉన్నాడ.గ్రామ సమస్యల నా సమస్యలే నా జీవితం అనుకుంటూ ప్రతి సమస్యను తీరుస్తూ గ్రామ అభివృద్ధికి పోరాడు తున్నాడు నిత్యం గ్రామంలో ఉంటున్నాడు.గ్రామ సమస్యలు నాసమస్యగా భావిస్తూ చేసిన పనికి గ్రామ ప్రజలు అభినందనలు తెలుపు తున్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లలు ఇవ్వడమే మా లక్ష్యం

• కాంగ్రెస్ పార్టీ



**జనగామ (ప్రతినిధి,జూలై30(జనంసాక్షి):** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు జనగామ పట్టణం లోని 14,15 వ వార్డు లలో ప్రజా ప్రభుత్వం లో భాగంగా పేద ప్రజలకు అండగా నిలిచి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయింది అని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పేద ప్రజలు ఏ మతమైన, ఏ పార్టీ అయినా అర్హులైనా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి చేసిన ఘన చరిత్ర ప్రజా ప్రభుత్వందని అన్నారు.. అనంతరం స్థానిక 2వ వార్డు లో కళ్యెం హరిపిత గారికి ప్రభుత్వం తరుపున మొదటి బిల్లు ఒక లక్ష రూపాయలు వచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూరు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ గాదెపాక రాంచందర్, వివిధ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజమ్,మల్లోజు గిరి,సంజీవ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్, సిద్దం శివ,యూత్ కాంగ్రెస్ నాయకులు గూగిళ్ళ శ్రీధర్, రామగల్ల అభినయ,రాజు,అరవింద్ మరియు వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## మృతుని కుటుంబానికి సింగపురం ఇందిరా అండ



**స్టేషన్ ఘన్పూర్, జూలై 30 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ పరిధిలోని శివునిపల్లికి చెందిన కోడిశాల రాము రోడ్డు ప్రమాదంలో ఇంటివల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా బుధవారం మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 50కిలోల బియ్యాన్ని కార్య కర్తలతో అందజేశారు.వారి కుటుంబ సభ్యులకు అండ గా ఉంటామని, నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని సింగపురం ఇందిర తెలిపారు.ఈ కార్యక్రమంలో జిలా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం యాదగిరి,మండల ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్ , మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న ,మండల ప్రధాన కార్యదర్శి పద్మ ,నాయకులు గుర్రంహరి ,పొన్నగంటి యాదగిరి ,సింగపురం ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**లక్షెట్టిపేట జులై 30 (జనంసాక్షి):** లక్షెట్టిపేట, న్యాయ వ్యవస్థ పై విద్యార్థులకు అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కాస మల్ల సాయికిరణ్ అన్నారు. బుధవారం గురుకుల పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యలో రాణించి సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించలనారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల గురించి తెలుసుకొని బాధ్యతతో నడుచుకుంటూ సమాజంలో మంచి పౌరులుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, సీనియర్ న్యాయవాదులు గడికొప్పుల కిరణ్, ఎన్. రాజేశ్వర్, జి. పద్మ సిహెచ్..శివకుమార్, ప్రిన్సిపల్ రమా కల్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల శక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన పెరుగుతుంది

- ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రూరల్,జూలై 30(జనంసాక్షి):** బాలశక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అనేక అంశాలపై అవగాహన కలుగుతుందని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలిపారు.బుధవారం సొన్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల శక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలశక్తి కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బాలశక్తి ద్వారా ఆరోగ్య పరంగా,విద్య పరంగా చైతన్యవంతులు అవుతారని తెలిపారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రాజేందర్ గారు,ఇంచార్జి డీఈవో,లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్, బిజెపి నాయకులు మార గంగారెడ్డి,హరీష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

- హాజరైన స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ

**వరంగల్ ఎంజీఎం, జూలై 30(జనంసాక్షి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో బుధవారం శాలివాహన (కుమ్మరి), వడ్రంగి , కమ్మరి కులస్తులు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహిం చారు. ఉదయం అమ్మవారికి శాలివాహన మహిళ పూజారులు శ్రావణ మాసంలో ఊరిలో ఇంటింటికి తిరిగి భక్తులు సమర్పించిన బియ్యము, నూనె, చక్కెర, చింత పండు వంటి పదార్థాలతో భక్తి శ్రద్ధలతో నైవేద్యం(సల్లు పారం) తయారుచేసి పోచమ్మ కు సమర్పించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. మధ్యాహ్నం శాలివాహనులు డప్పు చప్పుళ్లతో డీజే పాటలతో బోనాలు నెత్తిన పెట్టుకొని, యాట పోతులతో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించారు. ఇట్టి బోనాల ఉత్సవానికి స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ హాజరై అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయ అభివృద్ధి ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్య లు పోచమ్మ



గుడి నూతన భవనం నిర్మాణం కొరకు సహకరించాలని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ పోచమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పోచమ్మ దేవాల య అభివృద్ధి కమిటీ సభ్యులు శాలివాహన (కుమ్మర), వడ్రంగికమ్మరి కులస్తులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ బ్యూరో,జూలై 30 (జనంసాక్షి):** జిల్లాలోని అటవీ,గిరిజన ప్రాంతాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.అటవీ ప్రాంత అభివృద్ధికి మంజూరైన పనులు, లభించిన అటవీ అనుమతులు,చేపట్టిన పనుల పురోగతిని అధికారుల వద్ద నుండి వివరంగా తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గిరిజన ప్రాంతాలు,తండాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, వంతెనలు,డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అయా ప్రాంతాల్లో అవసరమైన చోట్ల అటవీ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా సర్వేలు నిర్వహించాలని పేర్కొన్నారు.నిర్మాణ పనుల కోసం సంబంధిత అటవీ అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు.



పునరావాస గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలు అర్హులకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల నగదు,భూములు తదితర పరిహారాలు అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను,ఆర్డీఓ రత్నకళ్యాణి,ఆర్ అండ్ బి, అటవీ,రెవెన్యూ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు పంపిణి నిరంతర ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**దస్తూరాబాద్, జూలై 30 (జనంసాక్షి):** ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు పేద ప్రజలకు ఆర్థికంగా ఎదగడానికి సహకరిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు అనేది అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రామాణిక గుర్తింపు అని అన్నారు. నూతన కార్డుల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణ మాఫీ, పింఛన్లు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల నుంచి పేదలు లబ్ది పొందవచ్చని తెలిపారు. మండలానికి 1352 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని, కుటుంబ సభ్యుల పేర్లను కూడా చేర్చినట్లు పేర్కొన్నారు. గతంలో వివాహితులు, పుట్టినపిల్లలకు కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇకపై ఎవరికైనా రేషన్ కార్డు అవసరమైతే ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మంజూరైన కార్డులను ఇంటి వరకు అధికారులే చేర్చుతారని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని, ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రేషన్ కార్డుల ద్వారా పేదలు ప్రభుత్వ పథకాలు పొందుతూ గౌరవప్రదంగా జీవించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, మండల ప్రత్యేక అధికారి నాగవర్ధన్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ విశ్వంబర్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టీయుసిఐ ఆధ్వర్యంలో జరుగురాలిని విజయవంతం చేయాలి



**గంగారం జులై 30 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు టీయుసిఐ కనీస వేతనం 26వేలు.కాంట్రాక్ట్ కార్మికులను రేగ్యులైజ్ చేయాలని పెన్షన్ 9 వేలకు పెంచాలని పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే ర్యాలిని విజయవంతం చేయాలని కోరుతూ గంగారం మండల కేంద్రాలలో కరపత్రాల ఆవిష్కరణ చేసిన జిల్లా కమిటీ నాయకులు పుణెం రవికుమార్ బచ్చల సాయి,జోగ సతీష్, పునేం పాపన్న, రవి వెంకన్న, కల్తీ కృష్ణయ్య, మహేష్, జంగిలి రాజు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్‌కు సన్మానం

**మహదేవపూర్: జూలై 30 (జనంసాక్షి):** కాటారం మార్కెట్ కమిటీ డైరెక్ట ర్ గా ఇర్షాద్ అహ్మద్ బుధవారం రోజున బాధ్యతలు చేపట్టిన సందర్భ ముగా మహాదేవపూర్ మైనార్టీ నాయకులు



ముస్లిం హక్కుల పోరాట సమితి మదీనా మజీద్ జిల్లా ఉపాధ్యక్షుడు హమీన్, మండల అధ్యక్షుడు ముజాహిద్ .ఉపాధ్యక్షుడు అహ్మద్ ఖాన్. కార్యదర్శి కమ్మర్ పాష శాలు వాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మైనార్టీ నాయకులు మాట్లా డుతూ. మైనార్టీ సభ్యునికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇచ్చిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుచేయాలి



**నర్సంపేట జూలై 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా బుధవారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాస్ ఒక ప్రకటన తెలిపారు ఆయన మాట్లాడుతూ ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడుతుంది సాధించుకున్న రిజర్వేషన్లకు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేతెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలనీ తెలంగాణ జనసమితి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన జరిపిన అనంతరం బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా పార్లమెంట్ లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరుతున్నాం.బి.సి రిజర్వేషన్లపై, బిజెపి.వాదన అసంబద్ధమైనది. రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన విధానాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆమోదించకపోవడం ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం అంటేనే ప్రజల భాగస్వామ్యం నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ సమాజంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజాభాగస్వామ్యాన్ని విస్తరించడానికి రిజర్వేషన్లు కీలకము ఈ రిజర్వేషన్లు అమలు పరిచి ప్రజల భాగస్వామ్యం చేయకపోవడం అప్రజాస్వామికమే. పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ఈవిశాల దృక్పథాన్ని అర్థం చేసుకోకుండా ప్రజలను గంధరగోల పరిచే ప్రయత్నం చేస్తున్నది.మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నిక్కచ్చిగా తన వైఖరి చెప్పకుండా దాటవేస్తూ దోబూచులాడుతోంది. ఈనేపధ్యంలో నడుస్తున్న వర్షాకాలసమావేశాలలోనే పార్లమెంట్ బిల్లుపెట్టీ తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి రావాల్సింది తెలిపారు

# సర్వాపూర్ బస్ సర్వీస్‌ను పాత పద్ధతిలోని పునరుద్ధరించాలి

- **ఈసర్వీస్ పైన ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వీడాలి**
- **సిపిఎం నేత గుండెబోయిన రవిగౌడ్**
- **సిపిఎం ఆధ్వర్యంలో సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్‌లో ప్రయాణికులతో ధర్నా**




**ములుగు ప్రతినిధి,జులై 30(జనంసాక్షి):** మండలం లోని ఏజెన్సీ గ్రామాలకు నిరంతరం అందుబాటులో ఉండే సర్వాపూర్ అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను వరంగల్ 2 డిపో నుండి ఇటీవల పరకాల డిపో కు మార్చడం జరిగిందని మారిన దగ్గర నుండి ఏదో ఒక సాకుతో బస్సులను గతంలో ఉన్నా విదంగా కాకుండా ఉదయం 9 గంటలకు సర్వాపూర్ నుండి హన్మకొండ పోవాల్సి ఉండగా ఆలా పోకుండా ములుగు నుండి పరకాల పోతుందని దీంతో హన్మకొండ కు హాస్పిటల్‌కు వివిధ పనుల నిమిత్తం పోయే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం నాడు సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్బంగా రవిగౌడ్ హాజరై మాట్లాడుతూ గతంలో ఉన్నా విదంగానే అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను నడుపాలని అన్నారు. ఏడు గ్రామపంచాయతీ ల పరిధిలో ని ప్రజలు రోజు జిల్లా కేంద్రం ములుగు కు వస్తుంటారని అలాగే హాస్పిటల్‌కు దూర ప్రాంతాలకు పోవటకు ఈ నైట్ హాల్ట్ బస్ హన్మకొండకు పోతే ఉపయోగం ఉండేదని అన్నారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వాళ్ళ తాపకోసారి బస్సు సర్వీస్ లను మారుస్తూ ప్రయాణికులు ఇబ్బందులు పడేలా విదంగా చేస్తున్నారని అన్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఉదయం 9 గంటల బస్సు హన్మకొండ కు పోయేలా చూడాలని రవిగౌడ్ ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది ముసలయ్య, ఆలయ ప్రచార కార్యదర్శి గుంట్టమీది వెంకటేశ్వర్లు, గుండెబోయిన సాంబయ్య, రమేష్,గాజే రామన్న, తిమ్మాపురం సాంబయ్య, ఫుల్ సింగ్, బాలసాని ఇందిరా, రమక్క, సమ్మక్క, యాదక్క, స్వరూప పాల్గొన్నారు.

# రెవిన్యూ డివిజన్ అమోదించకుంటే ఆగస్టు 15 రోజున ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తాం

- **బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు**



**ఏటూరునాగారం,జులై 30(జనంసాక్షి):** బుధవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత మాట్లాడుతూ, మైదాన ప్రాంత నాయకురాలు నాటి ఎమ్మెల్యే నేటి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి ప్రతిపక్ష నాయకురాలు గా ఉన్నప్పుడు రెవిన్యూ డివిజన్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఉత్తరం ఇచ్చినట్టు ప్రజలను నమ్మించి ఏజెన్సీ ప్రాంత బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచి, నేడు మంత్రి అయ్యాక రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అదేవిదంగా ఏజెన్సీ ప్రాంత రైతులు, కార్మికులు, మేధావులు, పత్రిక మిత్రులు ఒక్కసారి ఆలోచించండి. ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ అయితే మాత్రమే. మంగపేట, వెంకటాపురం, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు మండలాలు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అదేవిదం గా ఇప్పటికైనా బిఆర్ఎస్, కాంగ్రెస్ ఈ ప్రాంత నాయకులు ఒక్క సారి ఆలోచించండి. మీరు మైదాన ప్రాంత నాయకుల జెండాలు మోసుకుం టూ జేజేలు కొట్టుకుంటూ మన ప్రాంత అభివృద్ధి అడ్డుకుంటూ ఆనందం పొందుతున్నా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ మన ప్రాంత ప్రజలకు అవసరమా..? ఒక్కసారి ఆలోచించాల ని అన్నారు. అదేవిదంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖమంత్రి ఏటూరునాగారం రెవి న్యూ డివిజన్ ఆగస్టు 10లోపు అమోదించకుంటే ఆగస్టు 15వ తేది రోజున ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కార్యాలయంను బీజేపీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిది జాడి రామరాజు నేత అన్నారు.

# యాసరపు కుటుంబ సభ్యులను పరామర్శించిన

- **బిఆర్ఎస్ మండల నాయకులు**



**పెద్దవంగర జులై 30(జనంసాక్షి):** బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మండలంలో చిన్నవంగర గ్రామానికి చెందిన యసారపు యాకయ్య, మరణించగా వారి పార్థివదేహాన్నికీ పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సంతాపం సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు అయిలయ్య, బిఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్, గ్రామ పార్టీ ప్రధానకార్యదర్శి శివరాత్రి సోమనర్సు, గ్రామ యూత్ అధ్యక్షుడు బొమ్మెర నగేష్,మండల యస్టీ సెల్ ఉపాధ్యాక్షుడు జటోతు రవీందర్,మండల సోషల్ మీడియా నాయకులు జటోతు ఫుల్ సింగ్,జలగం యాకయ్య,ఎంపీపీయస్ మాజీ విద్యా కమిటీ ఛైర్మన్ యాసరపు వెంకటయ్య,యాసరపు వీరసోములు, ఉన్నారు.

# హాస్పిటల్ సిబ్బంది సమయ పాలన పాటించాలి

- **మండల ప్రత్యేకాధికారి విజయ్ కుమార్**



**మల్హర్, జూలై 30(జనంసాక్షి):** సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని మండల ప్రత్యేకాధికారి వై విజయకుమార్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ సందర్శించారు. పిహెచ్‌సి లో రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రిలో గల వివిధ రికార్డులు పరిశీలించారు. సిబ్బంది హజరు పట్టికను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఉన్నారు.

# తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలి



**శాయంపేట, జూలై 30 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని పెద్ద కొడపాకజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు తెలుగు కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పరకాల,నడికుడ, శాయంపేట మండలంలో పనిచేస్తున్న తెలుగు భాష ఉపాధ్యాయులు హాజరైనారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈసమావేశానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సారయ్య నాయక్ హాజరై మాట్లాడుతూ ,తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలని ,విద్యార్థి అక్షర దోషాలు లేకుండా తెలుగులో స్వీయ రచన చేసే స్థాయికి ఎదగాలని, అలాగే ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటూ బోధనలో సాంకేతిక పరిజ్ఞానం జోడిస్తూ విద్యార్థికి చేరువ కావాలి అన్నారు.విద్యార్థుల బేస్ లైన్ స్థాయి గురించి, పాఠ్య బోధన పద్ధతుల గురించి, పాఠ్య ప్రణాళిక గురించి, బోధనలో సాంకేతిక వినియోగం గురించి, ఉపాధ్యాయుల తమ తరగతి గది అత్యుత్తమ ప్రదర్శన గురించి చర్చించడం జరిగింది అని తెలిపారు. ఈ సమావేశంలో 25 మందికి పైగా వివిధ మండలాల తెలుగు బోధించే ఉపాధ్యాయులు హాజరయ్యారు అని తెలిపారు.

# ముల్కనూర్ సుధాకర్ హాస్పిటల్‌లో “విత్తన ప్రసాదం

- **ఆరోగ్యవంతమైన సమాజం దిశగా అడుగులు**
- **ఓవినూత్న కార్యమానికి శ్రీకారం చుట్టిన జంపాలవేణు**



**భీమదేవరపల్లి:జూలై30(జనంసాక్షి):** మండలంలోని ముల్కనూర్ సుధాకర్ హాస్పిటల్ ఆవరణలో ఒక వినూత్న కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది,చికిత్స పొందుతున్న రోగులకు విత్తన ప్రసాదం పంపిణీ చేశారు. రసాయనాలతో కూడిన గడ్డి మందులు,కలుపు మందుల వాడకం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో, ప్రజలు స్వచ్ఛమైన ఆహారాన్ని పండించుకుని, ఆరోగ్యక రమైన జీవనాన్ని గడపాల్సిన ఆవశ్యకతను తెలియ జేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని దామెర గ్రామానికి చెందిన జంపాల వేణు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలిలో రసాయనాలతో కలుషితమైన ఆహారం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పురుగుమం దులు కలుపు మందుల వాడకం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ముఖ్యంగా క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరిగిపోతున్నాయి.ఈ దుష్ప్రభావాల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే మనమే మంచి సహజసిద్ధమైన ఆహారాన్ని పండించుకుని తినడం అత్యవసరం అని నొక్కి చెప్పారు.ఈ విత్తన ప్రసాదం ద్వారా ప్రజలకు సేంద్రీయ వ్యవసాయం ఇంటి పెరట్లోనే కూరగాయలు పండించు కోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని హాస్పిటల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విత్తనాలు నాటి, స్వచ్ఛమైన ఆహారాన్ని పండించుకోవడం ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకో వచ్చు అని ఆసుపత్రి వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.ఈ వినూత్న కార్యక్రమం సమాజంలో ఆరోగ్య స్పృహను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగు అని పలువురు అభిప్రాయపడ్డారు.

## స్మశాన వాటిక స్థలం ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

• నర్సంపేట ఆర్డిఓకు వినతి



**చెన్నారావుపేట, జూలై 30 (జనంసాక్షి):** స్మశాన వాటిక స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని చెన్నారావుపేట నెంబర్ వన్ కాలనీవాసులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ శివారులో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ నర్సంపేట ఆర్డిఓ ఉమారానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద బర్ల దేవదాసు మాట్లాడుతూ 1971లో అప్పటి కలెక్టర్ మాధవరావు ఇచ్చినటువంటి భూమిలో గత 50 సంవత్సరాలుగా కాలనీలో మృతి చెందిన కుటుంబాలను అదే స్థలంలో సమాధులను చేస్తున్నామన్నారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు సమాధులను చెడగొట్టి భూమిని అక్రమంగా ఆక్రమించుకుని పంటలు వేస్తున్నారన్నారు. ఆక్రమించుకున్న భూమిని సర్వేయర్ ద్వారా సర్వే చేయించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాలనీ బాధ్యులు కందిక సునీల్ కుమార్, కందిక పృథ్వీరాజ్, నర్మెట సాంబయ్య, కన్నం ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు నర్మెట్ట యాదగిరి, సాధు నర్సింగారావు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్ కుమార్, ఆకులపల్లి రమేష్, తీగల అశోక్ కుమార్, ఆకుల పెల్లి అజయ్, యూత్ ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, ఆకులపల్లి కనకయ్య, ఆకులపల్లి సురేష్, బారపాక నవీన్, పాల్గొన్నారు.

## శ్రావణమాస బోనాలకు అంకురార్పణం

• అమ్మవారికి మొదటి బోనంగా కుమ్మరి కులస్తుల బోనం నివేదన



**వరంగల్ ఎంజీఎం, జూలై 30(జనంసాక్షి):** బుధవారం శ్రావణమాసం సందర్భంగా వరంగల్ నగర పరిధిలోని 40 డివిజన్లో శ్రావణమాసంలో అమ్మవారికి మొదటి బోణంగా కుమ్మరి కులస్తులు నివేదించడం ఆనవాయితీ . ఇందులో భాగంగా బుధవారం 40వ డివిజన్ పరిధిలోని కుమ్మరీ కులస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రావణమాసంలో రెండో వారం నుండి ఇతర కులస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆవునూరి బిక్షపతి, ఆవునురి రాము, ఆవునూరి రామ్మూర్తి, అధ్యక్షుడు ఆవునూరి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమారస్వామి, ఆవునూరి ఐలేష్, అవునూరి రామన్న, కందికొండ కుమార్, ఆవునురి భాస్కర్, ఆవునూరి రాము, చెల్పూరి రమేష్, కట్కూరి రాజేష్, ఆవునురి చిన్నరాజు అవును యాదగిరి, శివసత్తుల తో పాటు స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి బత్తిని అఖిల్ బత్తిని వసుంధర పాల్గొన్నారు.

## వరల్డ్ నో టొబాకో డేపై ర్యాలీ

• విద్యార్థులకు పొగాకుపై అవగాహన కల్పించిన జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ భాగ్యలక్ష్మి



**ములుగు/వెంకటాపూర్,జూలై30(జనంసాక్షి):** నిషేధిత మత్తు పదార్థాలలో ఒకటైన టొబాకో(పొగాకు)పై విద్యార్థులకు జడ్పిహెచ్ఎస్ హెడ్ మాస్టర్ భాగ్యలక్ష్మి అవగాహన కల్పించారు. విద్యార్థులకు పొగాకు వల్ల జరిగే ప్రాణ హాని గురించి తెలియజేశారు. పొగాకు వలన క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కలిగేలా తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రపంచ పొగాకు నిషేధిత రోజు ను ఉద్దేశించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీ నిర్వహణకు పిసా గ్రామసభ ఆమోదం





**మంగపేట జూలై 30 (జనంసాక్షి):** మండలంలోని చుంచుపల్లి ఇసుక క్వారీ నిర్వహణ అనుమతి కొరకు బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ యాకయ్య అధ్యక్షతన పీసా గ్రామసభ నిర్వహించగా గిరిజనుల ఆమోదం మేరకు ఏకగ్రీవం చేసినట్లు ఐటీడీఏ పిసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ తెలిపారు. ముందుగా గ్రామంలోని అర్హత కలిగిన నరసింహస్వామి గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు పరస్పర సమైక్య సహకార సంఘం లిమిటెడ్, చెంచులక్ష్మి ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అను రెండు సొసైటీలు ఉండగా గ్రామంలో మొత్తం గిరిజన ఓటర్లు 620 మంది ఉండగా 308 మంది హాజరయ్యారు. పిసా గ్రామసభ నిర్వహణ జరగాలంటే కనీసం కోరం సభ్యులు సంఖ్య 206 ఉండవలసిందిగా ఉండడం మొత్తం పిసా గ్రామ సభకు గిరిజనులు 308 హాజరవడంతో పిసా గ్రామసభను నిర్వహించినట్లు ప్రభాకర్ తెలిపారు. ఇసుక క్వారీ నిర్వహణకు ఎవరు మెజారిటీ పొందితే ఆ సంస్థకు నిర్వహణకు తీర్మానం చేయడం జరుగుతుందని తెలపడంతో గిరిజన ఓటర్లుతో చేతులెత్తే విధానంలో నరసింహస్వామి గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సొసైటీకి 125 ఓట్లు రాగా, చెంచులక్ష్మి ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీకి 180 గిరిజన ఓటర్లు అంగీకరించడంతో మెజార్టీ పొందిన చెంచులక్ష్మి ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు కోఆపరేటివ్ సొసైటీకి తీర్మానించినట్లు కొమరం ప్రభాకర్ వెల్లడించారు. అనంతరం ఇదే పిసా గ్రామసభలో ముందుగా గ్రామంలో మద్యం షాపు నిర్వాహనకు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా గ్రామస్తులందరూ మెజారిటీ సభ్యులు ఆమోదం తెలపడంతో ఏకగ్రీ వం చేసినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీసా ఆ కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, గ్రామ ప్రత్యేక అధికారి యాకయ్య, మండల పంచాయతీ అధికారి పొదిళ్ల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి మోడెం రాజేష్, స్థానిక ప్రొహిబిషనరీ ఎస్సై శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



**నెరడిగొండ జులై30(జనంసాక్షి):** అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లు అన్నారు. బుధవారం రోజున ఇచ్చోడ బోథ్ మండలంలోని రైతు వేధికలోలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా,బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా,బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారికి రేషన్ కార్డులు రాకపోతే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు వలన పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని, లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మితే వారి రేషన్ కార్డును రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులు ఆడిషన్స్,కొత్త కార్డులు ఇచ్చోడ152, సిరికొండ 61,మొత్తం 213బోథ్ 73,నెరడిగొండ 35, సొనాల104 ,మొత్తం 212లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ బోథ్ ఎంఎల్ఏ అదనపు కలెక్టర్ లైబ్రరీ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య ఆత్మ ఛైర్మెన్ రాజుయదవ్ ఏఎంసి ఛైర్మెన్ గంగారెడ్డిలు రేషన్ కార్డులను అందజేశారు. ఆర్డీవో స్రవంతి తహశీల్దార్‌లు ఎంపిడిఓ రెవెన్యూ పౌరసరఫరాల శాఖ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎమ్మెల్యేల వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

• ఉత్తమ విద్య, వసతులు కల్పించాలని సూచన



**ఖానాపూర్ జూలై 30 (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థలలో విద్యార్థులకు ఉత్తమ విద్య, వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌లు సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాల, బాలికల వసతి గృహాలను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ఉదయం-సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. సిలబస్‌ను నిశ్చిత సమయంలోగా పూర్తి చేయాలని చెప్పారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కూరగాయలు, వంట సామాగ్రిని పరిశుభ్రంగా నిల్వ ఉంచాల న్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే మెరుగైన చికిత్స అందించాలన్నారు. రాత్రి వేళల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందు లు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపా రు. అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వసతి గృహాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురా వాలని సూచించారు. అనంతరం కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి అధికారు లకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసీల్దార్ సుజాత, ఎంపిడిఓ సునీత, అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# బిజెపిలో చేరికలు...

• కండువాలు కప్పి ఆహ్వానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**చెన్నారావుపేట, జూలై 29 (జనంసాక్షి):** మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నాయిని శ్రీనివాస్ బిజెపి జిల్లా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్, జిల్లాకౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,పాల్గొన్నారు.

# ఆకాంక్ష హాట్ - వోకల్ ఫర్ లోకల్ ఉత్పత్తుల ప్రదర్శన

• ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్,ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని కళ్యాణ మండపంలో బుదవారం ఆకాంక్ష హాట్ వోకల్ ఫర్ లోకల్ అనే ప్రదర్శన ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను సందర్శించి వారు తయారు చేసిన ఉత్పత్తుల తయారీ విధానాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా మహిళా స్వయం సహాయక బృందాలు ఆదివాసీ కళాకారులు, గ్రామీణ పారిశ్రామికులు తయారు చేసిన మహువ లడ్డు, మిల్లెట్ బిస్కెట్లు, గిరిజన తేనె, చేతితో తయారైన జ్యూట్ బ్యాగులు వంటి అనేక సంప్రదాయ, స్వదేశీ ఉత్పత్తులు ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రదర్శన జూలై 30 నుండి ఆగస్టు 3, 2025 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన గ్రామీణ పారిశ్రామికులను ప్రోత్సహించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. వారు తయారు చేస్తున్న స్థానిక ఉత్పత్తులను చూసి, కొనుగోలు చేసి, వారికి మద్దతు ఇవ్వాలి అని పిలుపు నిచ్చారు




. ఈ విషయాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకుని, స్థానిక పారిశ్రా మిక రంగ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# అంబులెన్స్ డ్రైవర్ల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**జూలై 30 (జనంసాక్షి):** మహదేవపూర్ ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో అంబులెన్స్ డ్రైవర్ల ఆగిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ




సందర్భంగా అంబులెన్స్ డ్రైవర్లు ఏం ఉదయ్ కుమార్, ఎండి హసన్, ఎండి రాహు. మాట్లాడుతూ. గత ఐదు సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని గత సంవత్సరం 2024 నుండి వేతనాలు రావడం లేదని ఇప్పటికి 9 నెలలు గడిచినా కూడా వేతనాలు అంబులెన్స్ డ్రైవర్లకు చెల్లించడం లేదు. గత కొద్ది నెలలు జిల్లా కలెక్టర్ డీఎంఎఫ్టి ఫండ్ నుండి జీతాలు చెల్లించారు. కానీ ఇప్పుడు మాత్రం 9 నెలలు గడిచిన కూడా అంబులెన్స్ డ్రైవర్లకు జీతాలు చెల్లించడం లేదని కుటుంబంలో జీవనం గడవాలంటే చాలా ఇబ్బంది ఏర్పడుతుందని అలాగే జీతాలు ఇప్పించాలని పలుమార్లు జిల్లా కలెక్టర్కు విన్నవించడం జరిగిందని అయినా పట్టించు కోలేదని. జిల్లా కలెక్టర్ డీఎంఎఫ్టి ఫండ్ నుండి భూపాల్ పల్లి జిల్లా వైద్యశాల కు సంబంధించిన డిఎం అండ్ హెచ్ ఓ, పీహెచ్సి వైపు ఉన్న సిబ్బందికి జీతాలు చెల్లించడం జరిగింది. కానీ సామాజిక వైద్యశాలలో అంబులెన్స్ డ్రైవర్లు కు మాత్రం జీతాలు ఇప్పటివరకుకూడా ఇవ్వలేదని. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మహదేవపూర్ సామాజిక వైద్యశాలలో ఆంబులెన్స్ నడిపిస్తున్నటువంటి డ్రైవర్ల వేతనాలు చెల్లించాలని కోరినారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేత

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

**భూపాలపల్లి, జూలై 30 (జనంసాక్షి):** మంజునగర్ లోనీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 5, 9, 10,15 వార్డులైన ఆకుదారివాడ, బాంబులగడ్డ, సీఆర్ నగర్, క్రిష్ణకాలనీ, మహబూబ్ పల్లి, కుందూరుపల్లి, పుల్లూరిరామయ్యపల్లి, కాకతీయకాలనీ లకు చెందిన మొత్తం 94 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ లోకీలాల్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇతర అధికారులు కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంజూరీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా, రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించినోళ్లు ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోగా, పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే



దక్కుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరిం చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్న బియ్యం కాని ఇవ్వలేదన్నారు. ఈరోజుతో భూపాలపల్లి నియోజక వర్గంలో మొత్తం 3500 ఇళ్లకు మంజూరీ పత్రాలను ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.

# రైతులకు సరిపడా ఎరువులను అందేలా చర్యలు చేపడతాం

• అధ్యక్షులు గుగులోత్ రామస్వామి నాయక్



**ఖానాపురం, జులై 30 (జనంసాక్షి):** ఈ సీజన్లో అన్నదాతలందరికీ సకాలంలో సరిపడా ఎరువులను ఆరు విక్రయ కేంద్రాల ద్వారా రైతాంగానికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ అన్నారు. బుధవారం ఖానాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గుగులోతు రామస్వామి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైతులకు దోహదపడే విధంగా పలు తీర్మానాలు చేశారు. ఖరీఫ్ సీజన్ రైతులకు 6 ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా సరిపడా ఎరువులను అందిస్తామని రైతులకు అందుబాటులోనే ఎరువులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఆంజనేయులు, దేవినేని వేణు కృష్ణ వైస్ చైర్మన్, డైరెక్టర్స్ వేములపల్లి సునీత నీలం సాంబయ్య,బత్తిని భాగ్యమ్మ భాషబోయిన రాజు మేకల కుమా రస్వామి,శౌంఠి లక్ష్మయ్య, జాడి అచ్యుతం రవీందర్ రావు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇవ్వండి

• ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు

**పెద్దవంగర జులై 30(జనంసాక్షి):** ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ జాగృతికి నిరంతరం కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి బుధవారం పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ భూముల ధరలు ఆకాశాన్ని అంటగా, జర్నలిస్టులు చాలా పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నామని, వర్కింగ్ జర్నలిస్టులు ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. నేటికీ పాత్రికేయుల సొంతింటి కల కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి ఇండ్ల స్థలాలు ఇస్తానని మభ్యపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. గత పదేళ్ల కాలంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ లో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు ఆశలు చిగురించాయని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతు న్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం మాట్లాడే హక్కును హరించినా.. మీడియా ఎంతో ధైర్యంగా ప్రజా సమస్యలను ఎత్తి చూపిందని తెలిపారు. ప్రజలకు పూర్తి పారదర్శక పాలన అందించడంలో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వానికైనా చెవులు, కళ్లు మీడియానే



కాబట్టి, మీడియాలో పనిచేసే విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం వల్ల పారదర్శకమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి, సమాజహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లైతే వారి కుటుంబాల స్వంతింటి కళను సాకారం చేసినట్లు అవుతుందని తెలిపారు. శాసనసభ్యులుగా తమ పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించి, ఈ మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాజు ప్రధానకార్యదర్శి వేణు, కోశాధికారి శ్రీను సభ్యులు సదానందం, బుచ్చన్న , బాలాజీ పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్ గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలి

• చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి




**చెన్నారావుపేట జూలై 30 (జనంసాక్షి):** సోషల్ ఆడిట్ గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలని చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 16వ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు గ్రామాలలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించిన వాటిపై గ్రామాలలో సామాజిక తనిఖీ గ్రామ సభలను సోషల్ ఆడిట్ సభ్యులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోషల్ ఆడిట్ సభ్యులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఈసీ కిషోర్ కుమార్, ఏపిఓ అరుణ, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి గంగాధర్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు

**గణపురం,జులై30(జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణ మాసం బుధవారం పర్వదినాన్ని పురస్కరించు కుని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి



పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరిం చారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు రౌతు కిషోర్, పాల్గొన్నారు.

## మృతి చెందిన కుక్కను, ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు



**పెద్దవంగర జులై 30(జనంసాక్షి):** మృతి చెంది ప్రధాన రహదారిపై పడి ఉన్న వీధి కుక్కను ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. పూర్తి విరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా పెద్దవంగరలో బుధవారం రాత్రి జరిగిన సంఘటన ను స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.చిన్నావంగర శివారు కిస్టు తండాకు చెందిన జాటోత్ సురేష్ గౌరీ దంపతులకు ఒక సంవత్సరం ఆరు నెలల బాబు, మూడు నెలల పాప ఉంది. తనకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయం, ప్రైవేట్ కార్ డ్రైవర్గా పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోసిస్తున్నాడు. హైదరాబాదులోని తమ బంధువుల ఇంటికి ఫంక్షన్కు వెళ్లడానికి తన ద్విచక్ర వాహనం పై భార్య ఇద్దరు పిల్లలతో పెద్దవంగర క్రాస్ రోడ్ వద్ద బస్సు ఎక్కడానికి వస్తున్నాడు. ఈ క్రమంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో తొర్రూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై ఉదయం వీధి కుక్క మృతి చెంది ఉంది. మృతి చెంది ఉన్న వీధి కుక్కను ఢీకొని ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు రహదారిపై పడిపోయారు. సురేష్ గౌరీలకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం తొర్రూర్ లోని ప్రైవేట్ దవాఖాలకు తరలించారు. ఇద్దరు పిల్లలకు గాయాలు కాలేదు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

- కాంగ్రెస్ సీనియర్ నేత చందూలాల్



**మహబూబాబాద్ ప్రతినిధి, గూడూరు, జులై 30 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని ఏపూర్ గ్రామంలో ఐటిడిఏ (ఏజెన్సీ)కోట నుండి వచ్చిన ఇందిరమ్మ లబ్ధిదారులు బానోత్ లక్ష్మి చందూలాల్ ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రొసీడింగ్ కాపిని అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంకుడోత్ చందులాల్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని రాజకీయాలకు అతీతంగా పెద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తేజవత్ రజిత దిలీప్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బానోత్ జయరాం చందు నాయక్ బిచ్య ఇస్లావత్ రవి పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేత

- ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ గోపీనాథ్



**మహబూబాబాద్ ప్రతినిధి, గూడూరు, జులై 30 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పాటిమీది గూడెంలోని ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్, అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, డాక్టర్ వంకుడోత్ గోపీనాథ్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు చేతి రాత నైపుణ్యాన్ని పెంపొందించడానికి తెలుగు మరియు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ నోటు పుస్తకాలను అందజేశారు, ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు డాక్టర్ గోపినాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల ఘనంగా పాత్రికేయులకు సన్మానం

- బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు పృథ్విరాజ్ గౌడ్ కృతజ్ఞతలు
- ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**భీమదేవరపల్లి:జూలై30(జనంసాక్షి):** మండలానికి చెందిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ముల్కనూర్ లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్విరాజ్ గౌడ్ ప్రత్యేకంగా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఐదు సంవత్సరాల పాటు పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో తన రాజకీయ ఎదుగుదలకు, రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడానికి మండల విలేకరులు అందించిన సహకారం ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులను ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడు తూ పాత్రికేయుల సేవలను కొనియాడిన ఆయన, ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమైనదని ఉద్ఘాటించారు. మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు, పాత్రికేయులకు ఇండ్ల స్థలాల కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి,జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గండు మాజీ జెడ్పిటిసి గద్ద రాజమణి ,సమ్మయ్య, అంబీర్ కవిత, మార్పాటి అశోక్ రెడ్డి, మేకల రాజు, రాణాప్రతాప్ ,లక్కిరెడ్డి మల్లారెడ్డి,సిద్ధమల్ల రమేష్, బొజ్జపూరి పృథ్వీరాజ్,చొప్పరి నవీన్, అయిత సాయి తేజ,బండారి కరుణాకర్,ప్రదీప్ రెడ్డి, ములుగు సంపత్, అమరేందర్, శ్రీనివాస్,మహేష్, ఉదయ్,కాలేరు వికాస్, బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నేటి నుండి"ఆకాంక్ష హ్యాట్"హస్తకళల ప్రదర్శన కార్యక్రమాలు ప్రారంభం

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ బ్యూరో,జూలై 30(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో గురువారం నుండి"ఆకాంక్ష హ్యాట్" పేరుతో హస్తకళల ప్రదర్శన,కార్యక్రమాలు ప్రారంభమవుతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం నీతి ఆయోగ్ ఆకాంక్ష హ్యాట్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించబడుతుందని తెలిపారు.ఆగస్టు 4వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలా లకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన హస్తకళల ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించనున్నారని తెలిపారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్,ఖానాపూర్ శాసనస భ్యులు, జిల్లా అధికారులు,ఇతర విశిష్ట అతిథులు హాజరవుతారని చెప్పారు.గతంలో పెంబి మండలంలో నిర్వహించిన నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో ప్రదర్శించిన అత్యుత్తమ సేవలకు గాను జాతీయ స్థాయిలో కాంస్య పతకం లభించిందని అదనపు కలెక్టర్ తెలిపారు. దీనిని పురస్కరించుకుని ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంస్య పతక విజేతలైన పెంబి మండల అధికారులు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు,స్వయం సహాయక మహిళలు.ఇతర ఫ్రంట్లైన్ సిబ్బందిని జిల్లా స్థాయిలో సన్మానించ నున్నట్టు వెల్లడించా రు.ఈ ఘనత జిల్లాకు గర్వకారణమని, వారి సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో జరగబోయే ప్రశంసా కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాము లవ్వాల ని,జిల్లా ప్రజలు హస్తకళల ప్రదర్శనను ప్రోత్సహిం చాలని అదనపు కలెక్టర్ కోరారు

# ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,జూలై 30 (జనంసాక్షి):** జిల్లాలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉండేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఆధార్ నమోదు ప్రగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,ప్రజలందరికీ ఆధార్ అనేది అవసరమని, ఆధార్ లేని వారిని గుర్తించి, వీలైనంత త్వరగా వారి నమోదు పూర్తి చేయాలని సూచించారు.ప్రజలకు అవసరమైన పత్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని, విద్యాసంస్థలు ,అంగ న్వాడి కేంద్రాల్లో ఆధార్ లేని పిల్లల వివరాలు సేకరించి వారికి కార్డులు జారీ చేయాలని ఆదేశించారు.శిశువులు పుట్టిన వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలు తల్లిదండ్రు లకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించి,ఆధార్ కోసం నమోదు చేసుకునే లా చర్యలు చేపట్టాలని తెలిపారు.మారుమూల గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అధిక జనాభా కలిగిన పంచాయతీలను గుర్తించి ఆధార్ కేంద్రాలను పెంచాలని సూచించారు. బ్యాంకుల్లో ఆధార్ కేంద్రాల విస్తరణపై దృష్టి సారించాలని తెలిపారు. నూతన ఆధార్ కార్డులు మాత్రమే కాదు,ఇప్పటికే ఉన్న కార్డుల వివరాలు సరిగ్గా ఉండేలా అప్డేట్ చేసుకోవడం కూడా అవసరం.ఆధార్ జారీ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని,అప్డేట్ లేదా జారీ కొరకు అధిక ఛార్జీలు వసూలు చేయరాదని హెచ్చరించారు.ఈ దిశగా అధికారుల నియంత్రణ అవసరమని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్,యు ఐడిఏఐఆర్ ఓ కార్యాలయం హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ శోభన్, ఎల్డిఎం రామ్ గోపాల్,ఈడిఎం నదీం, పోస్టల్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో విలేకరుల పాత్ర అత్యంత కీలకం

- బిజెపి మండల మాజీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్విరాజ్ గౌడ్



**భీమదేవరపల్లి:జూలై30(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండల ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులనుభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ముల్కనూర్ లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి మండల మాజీ అధ్యక్షుడు పైడిపల్లి పృథ్విరాజ్ గౌడ్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో విలేకరులపాత్ర అత్యంత కీలకమైనదనిఅన్నారు. ఎల్లవేళలా ప్రజల సమస్యలను పరిష్కరించే విలేకరుల సేవలు అమోఘం అని తెలిపారు.ప్రభుత్వ అధికారులకు,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యలు పరిష్కారం దిశగా పత్రిక విలేకరులుపని చేస్తుంటారని కొనియాడారు. మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు, పాత్రికేయులకు ఇండ్ల స్థలాల కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గండు సారయ్య,మాజీ జడ్పిటిసిగద్ద రాజమణి, సమ్మయ్య, అంబీర్ కవిత,మార్పాటి అశోక్ రెడ్డి,మేకల రాజు, రాణాప్రతాప్,లక్కిరెడ్డి మల్లారెడ్డి,సిద్ధమల్ల రమేష్, బొజ్జపూరి పృథ్వీరాజ్,చొప్పరి నవీన్,అయిత సాయి తేజ,బండారి కరుణాకర్,ప్రదీప్ రెడ్డి , ములుగు సంపత్, అమరేందర్, శ్రీనివాస్,మహేష్, ఉదయ్,కాలేరు వికాస్, బిజెపి కార్యకర్తలు, పాత్రికేయులు పాల్గొన్నారు.